
# ఎదమ్రోగిన వీణ

–చీకటి సుబ్రహ్మణ్యం



"సార్!" అన్న పిలుపుతో తలెత్తి చూశాడు పోస్టుమాస్టర్ రమణయ్య. అతనే– ఆ యువకుడే– నెలలో కనీసం మూడుసార్లు ఆ సబ్ పోస్టాఫీస్‌కు విధిగా వస్తుంటాడు. స్ఫురద్రూపి– ఉంగరాల జుట్టు– కౌంటర్ అడ్డంగా వుంది గాని– లేకుంటే టక్ చేసుకున్న తీరు కూడ అందంగా కన్పించేది రమణయ్యకు. వచ్చిన ప్రతిసారీ అతని చేతిలో ఓ బ్రౌన్ కలర్ ఎన్వలప్ వుంటుంది. అందులో ఏవో కాగితాలు– ఆ కవరు మీద ఏదో అడ్రసు– ఎప్పుడూ రమణయ్య ఆ అడ్రసును చూడలేదు.

ఆ యువకుడి చేతిలోని కవరును తీసుకుని వెయిట్ చూశాడు. తూకానికి సరిపడా లెఖ్ఖలు కవరు మీద వేస్తూ– అడ్రసును చూశాడు. ఏదో పత్రిక తాలూకు అడ్రసు అది.

"మీరు... మీరు రచయితా?"

...ురు వద్ద మరెవ్వరూ లేకపో...ంతో అడిగాడు రమణయ్య ఆ యువకుడ్ని.

అవునన్నట్టు తలూపాడు గాని– ఆతని మొహంలో మాత్రం అసంతృప్తి తొంగి చూస్తుంది. దాన్ని బట్టి 'తిరుగు టపా' రచయిత అని స్పష్టమైంది రమణయ్యకు–

"ఒకమాట... ఏమీ అ...ంటు అడుగుతాను!"

రమణయ్య అన్నాడు స్టాంపులందిస్తూ ఆ యువకుడితో– కొద్దిగా జంకాడు ఆ యువకుడు ఆయన మాటలకు– 'మీ కథలెన్ని అచ్చయ్యాయి? ఎందులో పడ్డాయి?' అని ఆయన అడిగితే జవాబు అతని దగ్గర లేదు.

"అడగండి!" అన్నాడు బెదురుతూనే.

ఆ యువకుడు అనుకున్నట్టు ఆయన ఆ ప్రశ్నలు వేయలేదు.

"మీ అభిమాన రచయిత ఎవరు?" అని అడిగాడు–

ఇంటర్వ్యూ కొత్త మలుపు తెరిగినందుకు సంతోషబడ్డాడు యువకుడు.

...జెప్పు హో... ...

"వాడెవడు?"

వస్తున్న నవ్వును పళ్ళ బిగువున అదిమేశాడతను.

"ఆంగ్ల రచయిత!"

"బావుంది! మన తెలుగు వారి జబ్బే యిది. తెలుగులో ఎవరూ లేనట్టు ఆయనెవరో– నాకు తెలీని ఇంగ్లీష్ రైటర్ పేరు చెప్తావేమబ్బాయ్?"

"ఉన్నారండీ– ఒకే ఒక రచయిత్రి– ఆమె పేరు సౌమిత్రి!"

ఆ మాటలు చెప్తున్నప్పుడు అతనిలో ఆమె రచనల పట్ల ఎంత ఆసక్తి వుందో ఉచ్చారణలోనే ద్యోతకమౌతుండడం గమనించాడు రమణయ్య. అంతలో ఎవరో కౌంటర్ దగ్గరికి రావడంతో ఆ సంభాషణ అంతటితో ఆగిపోయింది. ఆ యువకుడు స్టాంపు లంటించిన కవరును పోస్టు డబ్బాలో వేసి వెళ్ళిపోయాడు.

★ ★ ★ ★

"సార్!" అన్న పిలుపుతో తలెత్తి చూశాడు రమణయ్య. ఆ యువకుడే చేతిలో బ్రౌన్ కలర్ ఎన్వలప్‌తో నిలబడి వున్నాడు.

"మొన్న మీరు పంపిన కథ అచ్చయిందా?" కవరును అందుకుంటూ అడిగాడాయన.

"ఆ వివరాలు అప్పుడే తెలియవు సార్. దాదాపు ఓ రెండు మాసాలు తర్వాత విషయం తెలుస్తుంది. ఇది మరో పత్రికకు పంపిస్తున్న కథ!"

## ఎదమ్రోగిన వీణ

"ఉద్యోగం చేస్తున్నావా?" వెయిట్ చూస్తూ అడిగాడాయన.

"లేదండి! డిగ్రీ పూర్తయింది. ఇంకా నిరుద్యోగినే–!"

"అయితే– అనవసరంగా డబ్బులు పోస్టాఫీస్‌కు తగలెడుతున్నావన్న మాట!"

"అంటే–!"

ఈసారి సూటిగా అడిగాడాయన ఆ యువకుడ్ని 'ఎన్ని కథలు అచ్చయ్యాయ'ని–

తత్తరపడ్డాడా యువకుడు.

"సాహిత్యం మీది చాపల్యం అలాంటిది సార్! మీకు తెలీదనుకుంటాను. కొన్ని కథలు చదువుతూ వుంటే– ప్రేరణ కల్గుతూ వుంటుంది. ఆ స్పందనలే కాగితం మీదికి ఎక్కించాలని ప్రయత్నించి ప్రతిసారీ ఓడిపోతున్నాను సార్! రాసిన ప్రతి కథా తిరిగి వస్తూంది!"

అతని కంఠంలో నిస్పృహ – నిరుత్సాహం.

"తొందర పడకబ్బాయ్! పుట్టిన పిల్లవాడు ఒకేసారి నడవడు. నడక నేర్చుకోడంలో ఎన్నోసార్లు క్రింద పడి– దెబ్బలకు గురవుతాడు. అలాగని నడవడం మానుకోడుగా. ఎన్నో తప్పటడుగులు వేసిన ఆ శిశువు, కొద్ది రోజులకు నడక నేర్చుకుంటాడు. అలాగే కథ రాయడం కూడ– కథలు తిరిగొస్తున్నాయని నిరుత్సాహ పడకుండా– ప్రయత్నించాలి"

ఆయన మాటలు ఆ యువకుడ్ని సంతృప్తిపర్చాయి. ఇన్నాళ్ళూ తను ఎడిటర్ల మీద దురభిప్రాయం కల్గి వుండేవాడు. కాని తన కథలో ఏవో లోపాలున్నాయని మొట్ట మొదటి సారిగా అతనికి అర్థమైంది. అందుకే 'సాహిత్య' మనే తీరాన్ని పూర్తిగా తను చేరలేక పోతున్నానని వూహించుకోగల్గాడు.

కవరుకు స్టాంపులంటించి, పోస్టు డబ్బాలో వేసి వెళ్ళి పోయాడా యువకుడు–

★ ★ ★ ★ ★

"సార్!"

అన్న పిలుపుతో తలెత్తి చూశాడు రమణయ్య. ఆ యువకుడే– అతని చేతిలో ఇప్పుడు బ్రౌన్‌కలర్ ఎన్వలప్ లేదు. పత్రికాఫీసు నుండి వచ్చిన కాంప్లిమెంటరీ కాపీ వుంది.

"నా కథ అచ్చయ్యింది సార్!"

అతనిలో సంతోషం– పాసయినట్టు పరీక్షా ఫలితాలు తెల్సినప్పుడు కూడ అతనంతగా సంతోషించ లేదు. చేతిలో చుట్ట చుట్టుకుని వున్న ఆ కాంప్లిమెంటరీ కాపీ డిగ్రీ కాగితానికంటే ఎంతో విలువైన దానిలా భద్రంగా అతడి చేతిలో బంధించబడి వుంది–

"తెల్సు– అయితే నీ పేరుతో అచ్చయిన ఆ కథ కొద్ది మార్పులు, చేర్పులకు గురయింది!"


రమణయ్య అన్న ఆ మాటలకు ఆశ్చర్య పడ్డాడా యువకుడు. ఆ విషయం ఆయన కెలా తెల్సిందనే సందేహంతో.

"నిజమే సార్! ప్లాట్ నాదే– కాని... శైలిలో, భాషలో మార్పు వుంది. మార్పులకు లోనయిందని మీ కెలాతెల్సు?"

నవ్వాడు రమణయ్య.

"ఆ కథను మార్చింది మరెవ్వరో కాదు. సౌమిత్రి !

"వ్వాట్?"



## సునీల్ కొత్త హీరోయిన్

సునీల్ దత్ ఎం పి అయిన సమయంలో విడుదలైన "కాలాధంధా గోరే లోగ్" చిత్రం తనకు మంచి గుణపాఠం నేర్పిందట అందులో స్మగ్లర్ పాత్ర ధరించిన సునీల్ ఎం పి అయి అనేక యిబ్బందులు ఎదుర్కొన్నాడట. ప్రస్తుతం దేశంలో రగులుతున్న వరకట్న సమస్యపై "ఏ అగ్ కబ్ బుఝేగీ" అనే చిత్రం నిర్మిస్తున్నాడు ఇందులో లండన్ అమ్మాయి షిబా హీరోయిన్‌గా నటిస్తోంది ఎన్నికల ప్రచారంలో ఈ అమ్మాయి తనకు బాగా సహకరించిందట కూడా ఆగస్టులో విడుదల చేయాలనుకున్న ఈ చిత్రం డింపుల్, రేఖల మూలంగా ఆలస్యమై దీపావళికి విడుదలవుతోందట మరి కొత్త హీరోయిన్ భవిష్యత్తు ఎలా వుంటుందో?



'అవును ఆ అమ్మాయి నా కూతురే పోస్ట్ డబ్బాలో మరో కవరువేసి వెళ్ళాక– ఆ కవరును తీయించి మా అమ్మాయికి యిచ్చాను నీ ప్లాట్‌ను ఎంతో మెచ్చుకుంది కాని శైలి, శిల్పం అందులో లేవు ప్రాణం వున్న మనిషికి గాలి, నీరు ఎంత అవసరమో– మంచి ప్లాట్‌కు శైలి, శిల్పం అవసరం అవి లేకనే మీ కథలు వెనక్కు వస్తున్నాయి మా అమ్మాయి సరిదిద్ది మీ పేరుతో పత్రికకు పంపించింది!"

తనకు పరోక్షంగా సహకరించినందుకు సంతోషపడ్డమేగాక– తన అభిమాన రచయిత్రి వున్న వూరే అయినప్పటికీ చాలా రోజులకు తెల్సుకున్నందుకు చింతించాడా యువకుడు

ఎన్నో యేళ్ళ నుండి ఆమె రచనల్ని చదువుతున్నప్పటికీ– ఆమె ఎడ్రస్‌ను తను తెల్సుకోలేక పోయాడు తెల్సుకోవాలని ప్రయత్నించినా సాధ్యపడలేదు కొందరు రచయిత రచయిత్రుల్లాగే ఆమె ఫోటో ఎక్కడా ప్రచురింపబడలేదు కొందరు సన్మానాలకు, పబ్లిసిటీకి సుముఖత చూపుతే– కొందరెందుకో అజ్ఞాతంలో వుండిపోతారు అలాంటి వారిలో సౌమిత్రి ఒకతేమో!

ఉన్న వూరు– అంతేగాక– పోస్టు మాస్టర్ కూతురు గనుక ఆ యువకుడికి 'సౌమిత్రి' అడ్రస్ తెల్సుకోడం అట్టే కష్టం కాలేదు పోస్టాఫీస్‌ను కట్టేశాక రమణయ్యను పాలో అవుతూ– ఆయన ఇంటిని తెల్సుకున్నాడు అందుకు దొంగలా – గిల్టీగా ఫీలయినందుకు బాధపడినా– 'సౌమిత్రి' అడ్రస్ తెల్సుకున్నందుకు కొంత థ్రిల్‌ను గూడ పొందాడు

తను నిర్ణయించుకున్న రోజు ప్రకారం శనివారం ప్రొద్దున్నే నిద్రలేచాడు రేడియోలో 'శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం' వస్తూంది నవ్వుకున్నాడు తనకు జ్ఞాపకం వున్నంత వరకూ ఏనాడూ సుప్రభాతం వినేంతటి టైమ్‌లో నిద్ర లేవలేదు

త్వరగా డ్రస్సప్ అయి – సౌమిత్రి ఇంటిని చేరుకున్నాడు చుట్టూ కాంపౌండు వున్న ఆ యిల్లు– పెద్ద యిల్లేమీ కాదు ఓ పెంకుటిల్లు కాంపౌండ్‌లోని ఖాళీ స్థలంలో పూలమొక్కలు, వంగ మొక్కలు క్రోటన్స్– ఇరువైపులా వుండి మధ్యలో సన్నటి నడువా–

కాంపౌండ్ గేట్ తెరచుకుని నడవా మీద నడవబోతూ ఠక్కున ఆగిపోయాడు లోపలి నుండి– మృదు మధుర సంగీతాన్ని వినిపిస్తున్న వీణ ఆ వీణ నుండి వచ్చే సంగీత తరంగాల లయకు ఆ కాంపౌండ్‌లోని ప్రతి మొక్కా, చెట్టూ ఎంతో ఆసక్తిగా వింటున్నట్టు అతనికి అన్పించింది

సౌమిత్రి రచయిత్రే కాదు మంచి సంగీతాభిరుచి గలది– ఆ యువకుడి గుండెల్లో ఆమెను ఎంతో వేగంగా కలుసుకోవాలనే ఆరాటం –

వీణా వాయిద్యంతో భూపాల రాగం ఆలాపిస్తున్నది సౌమిత్రి ఆ

# దుర్గా భవానీ



దయగనవమ్మా- దుర్గా- భవానీ
జయముల నొసగీ- కాపాడు జననీ

భర్గునిరాణివి- బంభరవేణివి
నిర్గుణ మాతవు- నిర్మల వాణివి
అమల యశస్వివి- అర్థిజనమోదినీ — దయ
శ్యామల మూర్తివి- కాత్యాయినీ

విజ్ఞాన దాత్రివి- వినయశీలివి
అజ్ఞానమును బాపు- ఆర్తరక్షణివి
ఆశ్వయుజ మాసాన- అవతారములు దాల్చి — దయ
విశ్వమోహనముగ- వెలిగేటి దేవి

సుక్షేత్రమగు దివ్య- ఇంద్రకీలాద్రిని
అక్షయముగ వెలసి- ఆదరించే తల్లి
రక్షణ దుర్గము- నీ దివ్యరూపము, శుభ — దయ
లక్షణముల నొసగి-వోద్రోలు పాపము

పి. వి. సీతారామమూర్తి

## ఎదమ్రోగిన వీణ

ఆలాపనలోని రసానుభూతిని పొందిన ప్రకృతి- ఇంకాస్త అలుముకుని యున్న చీకటిని చీల్చుకుంటూ- వెలుగు రేఖలు పూర్తిగా విచ్చుకున్నాయి. అలసిపోయిన ఆమె చేతి వ్రేళ్ళు కూడా వీణా తంత్రులను మీటను మానేశాయి.

ఆ యువకుడి అడుగులు ముందుకు పడ్డాయి. ఓరగా తెరచియున్న తలుపులను నెట్టాడు. కిర్రుమని చప్పుడు చేశాయి. కాని... ఆమె తలతిప్పి చూడలేదు. గుమ్మాని కభిముఖంగా వున్న ఆమె ముఖాన్ని అతను చూసే అవకాశం మరికొన్ని క్షణాల్లో జరగబోతూంది-

"ఏమండి....!"

సన్నగా పిలిచాడు ఆ యువకుడు.

తలత్రిప్పి చూడలేదామె.

ఇంకాస్త గట్టిగా పిల్చాడు.

గదిలో కెవరూ రానట్టే- ఏమీ జరుగనట్టే ఆమె అలాగే వుండిపోయింది.

ఒళ్ళోని వీణను ప్రక్కన పెట్టి వెనుదిరిగి చూసిందామె. అతని పిలుపుతో కాదు- కాజువల్‌గా-

అంతే-

ఆ యువకుడు అప్రయత్నంగా రెండడుగులు భయంతో వెనక్కి వేశాడు. ఆమె అనుమతి లేకుండ లోనికి ప్రవేశించినందుకు కాదు.

ఎన్నో సుందర దృశ్యాలను తన కలంతో అద్భుతంగా మలచిన సౌమిత్రి-

'విధి' కలాన్ని ఆకర్షించలేక పోయింది.

ఎన్నో కథలకు జీవం పోసి- పాఠకుల హృదయాలను స్పందింప జేసిన సౌమిత్రి- ఓ పాఠకుని హృదయంలో భయంకర రూపాన్ని ముద్రిస్తూంది.

కథలలో విశిష్టతను చూపిస్తూ- పుష్టికరమైన కవనాన్ని అల్లిన ఆమె- షష్టిపూర్తి చేసుకున్నట్టున్న వదనంలో కన్పిస్తుందని ఆ యువకుడు వూహించలేదు.

ముఖంనిండా స్ఫోటకపు మచ్చలు- వాటిలో నల్లబడ్డ ముఖం- ఏ కోణంలో నుంచి చూసినా- ఆమెలో అందంకంటే- అందవికారం అధికంగా కన్పిస్తూంది.

ఎన్నో చక్కటి కథలు రాసిన ఆమె-

ఎంతో అందమైన పేరున్న ఆమె-

అందంగా వుంటుందనుకున్న అతని అంచనాను తారుమారు చేసింది.

"నేను... నేను...!"

ఆమె పలుకలేదు. అసలు అతని మాటలు వినిపించినట్లు లేదు. ముఖంలోని భావాలు మాత్రం "మీ రెవరు?" అని మాత్రం ప్రశ్నించాయి.

దిక్కుతోచక గోడలవేపుకు చూశాడు. డమ్ అండ్ డెఫ్ స్కూల్లో మెరిట్ సర్టిఫికెట్‌ను ఓ ఉన్నతాధికారి నుండి అందుకుంటూన్న సౌమిత్రి-

అంటే 'సౌమిత్రి'- మూగది కూడానా?

క్షణకాలం అతని హృదయం విచిత్రానుభూతికి గురైంది.

ఆమె నిర్జీవమైన ముఖం కలదైనా- జీవమున్న రచయిత్రి. ఆమె హృదయంలో ఉన్నత భావాలు- ఆ భావాలే ఆమె రచనల ప్రతీకలు-

అందమున్న తనకు- ఆమె భావాల్లో వీసమంత కూడా లేవు.

నెగటివ్ ఒకరు- పాజిటివ్ ఒకరు.

అప్రయత్నంగా అతని కళ్ళ నుంచి చప్పుడుకాని కన్నీళ్ళు రాలాయి.

నెమ్మదిగా అడుగులు ముందుకు వేశాడు.

అతని పెదవుల కదలిక- ఆమెలో ఆనందాన్ని విరజిమ్మాయి.

విచ్చుకున్న లతాంతాల్లా ఆమె కళ్ళు వెడల్పయ్యాయి.

మరుక్షణంలో- ఆ యువకుడి ఛాతి మీద ఆమె తల- అతను నిమురుతూ మృదువైన అతని చేతులు- బందీగా- ఓ ప్రేమమూర్తి కౌగిలిలో 'భార్య'లా సొంత హక్కు అతనికున్నదన్నట్లు గదిలో ప్రశాంతత- నిశ్శబ్దం.

వారిప్రేమను అర్థం చేసుకున్నట్లు రెండు పిచ్చుకలు- ఒకటి ఆడ- ఒకటి మగ- కిచకిచమంటూ- బర్రున వారిపై నుండి బయటకు దూసుకు పోయాయి సరసాలాడుతూ.